RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 314 సోమవారం 16 - 06 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## నదిపై వంతెన కూలి ఆరుగురు మృతి.. 25 మంది గల్లంతు

ఆదివారం పూట విషాదం చోటుచేసుకుంది.

మహారాష్ట్ర పూణే జిల్లాలో ఇంద్రాయణి నదిపై ఉన్న వంతెన అకస్మాత్తుగా కూలిపోయింది.

ఈ ప్రమాదంలో ఆరుగురు మరణించగా, దాదాపు 20 నుంచి 25 మంది గల్లంతైనట్లు తెలుస్తోంది.



మహారాష్ట్ర: గుజరాత్ ఎయిర్ ఇండియా ఘటన మరువక ముందే.. మహారాష్ట్ర పూణే జిల్లాలో మరో ఘోర విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న వంతెన కుప్పకూలడంతో ఆరుగురు మరణించగా.. మరో 25 మంది గల్లంతయ్యారు. మిగతా..2లో

## మరో 15 రోజుల్లో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్: మంత్రి పొంగులేటి



తెలంగాణలో ఈ నెలాఖరులోగా స్థానిక ఎన్నికల షెడ్యూల్

మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు, తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు

సోమవారం కేబినెట్ భేటీలో ఎన్నికల నిర్వహణపై చర్చ

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈ నెలాఖరులోగా షెడ్యూల్ వెలువడనుందని శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మిగతా..2లో

## కేంద్రమంత్రి పియూష్ గోయల్ తో

# సీఎం చంద్రబాబు భేటీ...

- సీఎం చంద్రబాబుతో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ భేటీ
- అమరావతిలో సమావేశం
- హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్లపై కేంద్రమంత్రికి చంద్రబాబు వినతి
- పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించాలని కోరిక
- ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ జీఎస్టీపైనా చర్చ
- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం



అమరావతి :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖామంత్రి పియూష్ గోయల్‌తో సమావేశమయ్యారు. ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలకమైన అంశాలపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర రైతులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా, హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పొగాకు ధరలు గణనీయంగా పడిపోయిన నేపథ్యంలో మిగతా..2లో

# సైప్రస్ చేరుకున్న ప్రధాని మోడీ

## స్వయంగా అధ్యక్షుడి స్వాగతం..

- మోడీ లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవ్వగానే సైప్రస్ అధ్యక్షుడు నికోస్
- ప్రధాని జూన్ 15-16 తేదీల్లో సైప్రస్‌లో అధికారిక పర్యటన
- టర్కీకి సమీపంగా ఉండే ఈ చిన్న దేశానికి ప్రధాని మోడీ పర్యటనకు వెళ్లడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



ఢిలి: ప్రధాని నరేంద్రమోడీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా ద్వీప దేశం సైప్రస్ చేసుకున్నారు. మోడీ లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవ్వగానే సైప్రస్ అధ్యక్షుడు నికోస్ (క్రిస్టోడౌలైడ్స్) ప్రోటోకాల్ పక్కనపెట్టి, స్వయంగా ప్రధాని మోడీకి స్వాగతం పలికారు. సైప్రస్ అధ్యక్షుడి ఆహ్వానం మేరకు, ప్రధాని జూన్ 15-16 తేదీల్లో సైప్రస్‌లో అధికారిక పర్యటన చేస్తున్నారు. జూన్ 16-17 తేదీల్లో కెనడాలో జరిగే జీ-7 శిఖరాగ్ర సమావేశానికి వెళ్తున్న ప్రధాని మోడీ, మార్గం మధ్యలో సైప్రస్‌లో పర్యటిస్తున్నారు. కెనడా పర్యటన తర్వాత జూన్ 18న క్రొయేషియా దేశంలో ప్రధాని మోడీ పర్యటన కొనసాగుతుంది. టర్కీకి సమీపంగా ఉండే ఈ చిన్న దేశానికి ప్రధాని మోడీ పర్యటనకు వెళ్లడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సైప్రస్‌కి శత్రువు టర్కీ. టర్కీ మన శత్రువు పాకిస్తాన్‌కి ప్రతీ విషయంలోనూ మద్దతుగా నిలుస్తోంది. మిగతా..2లో

## మీ పాత్ర మరువలేం'

# నాన్న మాటలు - గెలుపు బాటలు

- నేడు తండ్రుల దినోత్సవం
- పిల్లల మనసు తెలిసిన మంచి మనిషి నాన్న
- బిడ్డల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తండ్రులు
- బాధ్యత పర్వం నెత్తిన ఎత్తుకుంటూ, పిల్లలతో ఎంతో ప్రేమగా, ఆప్యాయంగా రక్షణ కవచంలా నిలుస్తాడు.




ఢిల్లి : ప్రపంచానికి నిన్ను పరిచయం చేసేది అమ్మ. నీకు ప్రపంచాన్ని పరిచయం చేసేవాడు నాన్న. తల్లి నవమాసాలు మోసినా, తండ్రి మాత్రం ఆ బిడ్డకు రెక్కలు వచ్చేవరకు తోడుగా ఉంటూ వెన్నంటే నిలుస్తాడు. మిగతా..2లో

## 'తల్లికి వందనం' సూపర్ సక్సెస్

# అయిందని మంత్రి లోకేశ్



తల్లుల ఆనందం చూసి జగన్‌కు కడుపుమంట పెరిగిందంటూ ఎద్దేవా

జగన్ తన పత్రికలో ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

కొందరు లబ్ధిదారులకు క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే నిధుల విడుదలని స్పష్టం

జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది.. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను

దొంగ లెక్కలు, అవినీతి జగన్ బ్రాండ్ అని, తమది కాదని విమర్శ

జగన్‌కు రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తానంటూ లోకేశ్ వ్యంగ్యం

అమరావతి : 'తల్లికి వందనం' పథకం అద్భుత విజయం సాధించిందని, ఇది చూసి మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి కడుపుమంట మూడు రెట్లు పెరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అందుకే, ఈ పథకం అమలు తీరుపై జగన్ రెడ్డి తన పత్రిక ద్వారా మరోసారి అసత్య ప్రచారానికి తెరలేపారని మిగతా..2లో

## మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ




- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్లపై ముందుకు వెళ్తోంది.
- తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం

# విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు..

- రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది.
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన



తెలంగాణ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ ఒప్పందం కుదుర్చుకుంది. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ అవగాహన ఒప్పందం చేసుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన టెక్? సదుపాయాలను ప్రభుత్వం అందించనున్నది. ఇందుకు నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్? పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్?దార్? నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్? అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. మిగతా..2లో

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో

# లీడర్ కార్యక్రమం

- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం ప్రారంభమైంది.
- యువతలో నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో దీనిని ఆరంభించినట్లు



హైదరాబాద్: తెలంగాణ యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. యువతను రాజకీయాల్లోకి రప్పించి, సమాజంలో మార్పు తీసుకురావడానికి అవసరమైన నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్లకవిత మిగతా..2లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 16 - 06 - 2025

## మరో 15 రోజుల్లో తెలంగాణలో

# స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

మొదటి పేజి తరువాయి

ఆదివారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. సోమవారం జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్థానిక ఎన్నికల అంశంపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. మొదటి దశలో మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జెడ్పీటీసీ)కు ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి వివరించారు. ఆ తర్వాత సర్పంచ్ పదవులకు, అనంతరం పురపాలక సంఘాలకు ఎన్నికలు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు కేవలం 15 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని చెబుతూ, అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న అభ్యర్థులనే పార్టీ బరిలోకి దించుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత 16-17 నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత స్థానిక నాయకులపై ఉందని మంత్రి గుర్తుచేశారు. అంతేకాకుండా, 'రైతు భరోసా' కింద ఆర్థిక సహాయం, సన్న రకం వరి ధాన్యానికి బోనస్ వారంలోగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

## 'తల్లికి వందనం' సూపర్ సక్సెస్ అయిందని మంత్రి లోకేశ్

"తల్లికి వందనం సూపర్ సక్సెస్! తల్లుల కళ్లలో ఆనందం చూసి

మొదటి పేజి తరువాయి

జగన్ రెడ్డి గారి కడుపు మంట మూడింతలు పెరిగింది. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు. ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, లేదా అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు. గ్రామ సచివాలయం, లేదా వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారు అనుకుంటే ఎలా? మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం... చెయ్యనివ్వం. జగన్ రెడ్డి గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది... రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి... కాస్త తగ్గుద్ది" అంటూ ఎద్దేవా చేశారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి

# ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, జూన్ 15: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను కేంద్రం ఆమోదించే లోపే.. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా.. ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లుతుండడం అన్యాయమన్నారు. అయితే రెండు రోజుల క్రితం ఇదే అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు.. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతోపాటు నది జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘిస్తుందని.. దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ మీకు తోడుగా నిలుస్తుందని ఆ లేఖలో హరీశ్ రావు స్పష్టం చేశారు. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుండం.. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండడంతో శనివారం హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇంకోవైపు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఆ క్రమంలో వాటి గురించి ఆయన స్వయంగా కేంద్రం వద్దకు వెళ్లి చర్చిస్తున్నారు. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి లేదు. రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణాలకు అనుమతి కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బనకచర్ల వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు.

## సైప్రస్ చేరుకున్న ప్రధాని మోడీ..

# స్వయంగా అధ్యక్షుడి స్వాగతం..

మొదటి పేజి తరువాయి

ఇలా శత్రువుకు శత్రువు మిత్రుడు అనే నీతిలో భాగంగానే భారత్-సైప్రస్‌తో మంచి సంబంధాలను కొనసాగిస్తోంది. టర్కీ-పాకిస్తాన్‌ని ఎదుర్కోవడంలో మధ్యదరా సముద్రంలోని సైప్రస్ వ్యూహాత్మక ప్రాధాన్యతను భారత్ గుర్తించింది. ఇది ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ కీలక కేంద్రంగా మారే అవకాశం ఉంది.

### జాక్‌పాట్ కొట్టిన భారత్.. అండమాన్ సముద్రంలో భారీగా ఆయిల్ నిల్వలు..

దీనికి తోడు 2026లో సైప్రస్ యురోపియన్ యూనియన్ (ఈయూ) కౌన్సిల్ రొటేషనల్ అధ్యక్ష పదవిని చేపడుతోంది. ఇది కూడా ఒక కారణంగా కనిపిస్తోంది. 23 ఏళ్ల తర్వాత తొలిసారిగా భారత ప్రధానిగా మోడీ సైప్రస్ పర్యటనకు వెళ్లారు. ఇది భారత్-ఈయూ సహకారానికి మార్గం సుగమం చేస్తుంది. టర్కీతో ప్రాదేశిక జలాల విషయంలో సైప్రస్ టర్కీకి తీవ్ర విభేదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌ని సైప్రస్ కూడా మంచి మిత్రుడుగా చూస్తోంది. తూర్పు మధ్యధరా సహజ వాయువు అన్వేషణలో సైప్రస్ కీలక పాత్ర పోషిస్తుంది, టర్కీ డ్రిల్లింగ్ కార్యకలాపాల కారణంగా ప్రాంతీయ ఉద్రిక్తత ఏర్పడుతోంది. టర్కీ ఆధిపత్య ధోరణిని సైప్రస్, గ్రీస్ వ్యతిరేకిస్తున్నాయి. ఈ రెండు దేశాలతో పాటు టర్కీతో సరిహద్దు కలిగిన ఆర్మేనియాతో భారత్ సంబంధాలు ఇటీవల కాలంలో మెరుగయ్యాయి.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం..


మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుందని తెలిపారు. రాజకీయాల్లోకి యువత రావడం ద్వారా స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

### ప్రశ్నించే తత్వానికి ప్రాధాన్యం

తెలంగాణ గడ్డ అంటే ప్రశ్నించే తత్వం అని కవిత పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వం మనతో ఆగవద్దని, ముందు తరాలకూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ప్రశ్నించే ఆలోచనలను ప్రోత్సహించడం ముఖ్యమని స్పష్టం చేశారు కవిత. దీని కోసం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ నెల మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడతాయన్నారు. జులైలో హైదరాబాద్‌లో ప్రారంభించి, ఆగస్టు నుంచి జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంపై ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనాలని కవిత కోరారు. ఇది ఒక నిరంతర కార్యక్రమంగా కొనసాగుతుందని ఆమె వెల్లడించారు.

### ప్రజాప్రతినిధుల విధులు



సర్పంచ్ నుంచి మొదలుకుని ఎమ్మెల్యే, ఎంపీ వంటి ప్రజాప్రతినిధుల విధులు, పరిధి, పరిమితులు అందరికీ తెలియాల్సిన అవసరం ఉందని కవిత ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాసమస్యలను గుర్తించడం, వాటిని పరిష్కరించడం, అభివృద్ధికి నిధులు సాధించడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఉంటే అన్ని దారులు ప్రజాసంక్షేమం వైపు వెళ్తాయని ఆమె అన్నారు.

### యువత పాత్ర

యువత, మహిళలు, తెలంగాణ వాదాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రతీ ఒక్క నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నామని కవిత పేర్కొన్నారు. చేసే పోరాటాలకు కూడా ఫలితం వచ్చే రోజు వస్తుందని ఆమె చెప్పారు. మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చినందున.. రాబోయే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మహిళా అభ్యర్థుల నాయకులు కావాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 153కు పెరుగుతాయని, లోక్ సభ సీట్లు కూడా పెరుగుతాయని అన్నారు. కాబట్టి, మనం నాయకులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకూ ఉద్యమిస్తామని వెల్లడించారు కవిత.

# నదిపై వంతెన కూలి ఆరుగురు మృతి.. 25 మంది గల్లంతు

మొదటి పేజి తరువాయి

ఈ ఘటన పూణే జిల్లాలోని కుందమల గ్రామ సమీపంలోని పింప్రి చించ్వాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు, రక్షణ బృందాలు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు.

### సండే కావడంతో

గత నాలుగు రోజులుగా పూణే ప్రాంతంలో భారీ వర్షం కురుస్తోంది. అందువల్ల ఇంద్రాయణి నది నీటి ప్రవాహం పెరిగింది. ఆదివారం కావడంతో ఆ ప్రదేశానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వచ్చారు. దీంతో ఆ పాత వంతెన జనాల బరువు తట్టుకోలేక కూలిపోయిందని అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. మరోవైపు పర్యాటకుల భద్రత కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. కుండమల ఒక పర్యాటక ప్రదేశం. ఈ ప్రాంతం ప్రమాదకరమని చెబుతారు. కానీ వర్షాకాలంలో ముఖ్యంగా శని, ఆదివారాల్లో ఈ



ప్రదేశం పర్యాటకులతో బిజీగా మారిపోతుంది.

### సహాయక చర్యలు

ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పింప్రి-చించ్వాడ్ పోలీసులు, స్థానిక అధికారులు, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు రక్షణ కార్యకలాపాల్లో పాల్గొంటున్నాయి. గల్లంతైన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని, వెంటనే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించింది.

### సీఎం స్పందన

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించే అవకాశం ఉంది. అదనంగా, వంతెన కూలిపోవడానికి గల కారణాలను లోతుగా విచారించేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన రాష్ట్రంలోని పాత వంతెనల భద్రత, నిర్మాణ నాణ్యతపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. ఈ దుర్ఘటన రాష్ట్రంలోని ఇతర వంతెనల పరిస్థితిని పరిశీలించాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

# కేంద్రమంత్రి పియూష్ గోయల్ తో సీఎం చంద్రబాబు భేటీ

మొదటి పేజి తరువాయి

రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే సుమారు రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు ఆయన కేంద్రమంత్రికి వివరించారు. ఈ ప్రక్రియ కోసం బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు పొగాకు కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ రూ.300 కోట్లలో, టొబాకో బోర్డు ద్వారా రూ.150 కోట్లను భరించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. అంతేకాకుండా, పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి కీలక ప్రక్రియలను టొబాకో బోర్డు ద్వారా సమర్థవంతంగా నియంత్రించేందుకు వీలుగా ప్రస్తుత చట్టాలకు అవసరమైన సవరణలు చేయాలని కూడా ఆయన పీయూష్ గోయల్‌ను అభ్యర్థించారు. పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించే ప్రతిపాదనను పునఃపరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. ఈ సుంకం తగ్గింపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఆర్థిక



ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్' లక్ష్యాల సాధనకు కూడా ఈ నిర్ణయం ప్రతికూలంగా పరిణమిస్తుందని సీఎం గుర్తుచేశారు. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాల సమస్యను కూడా చంద్రబాబు ప్రస్తావించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరిపి, సుంకాల భారాన్ని తగ్గించేలా చూడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సీఫుడ్‌పై అమెరికా విధించిన 27 శాతం సుంకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 8 లక్షల మంది ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఆక్వా రైతులపై పడుతున్న ఈ అదనపు భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, మామిడి గుజ్జు (మ్యాంగో పల్ప్) పై ప్రస్తుతం ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కోరారు. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా గోయల్‌కు తెలియజేశారు. రాష్ట్ర రైతాంగం, పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# మీ పాత్ర మరువలేం' - నాన్న మాటలు - గెలుపు బాటలు

మొదటి పేజి తరువాయి

బాధ్యత పర్వం నెత్తిన ఎత్తుకుంటూ, పిల్లలతో ఎంతో ప్రేమగా, ఆప్యాయంగా ఉంటూ వారికి ఎలాంటి బాధ దరిచేరకుండా రక్షణ కవచంలా నిలుస్తాడు. వారికి నడక, నడవడిక, నాగరికత, సమాజంలో మనగలిగే ఒడుపు, లౌకిక వ్యవహారాలకు సంబంధించిన లాంటివెన్నో నేర్పించే ఆది గురువు. తన పిల్లల ఎదుగుదలకు అహర్నిశలూ శ్రమించే వ్యక్తి నాన్న. ఆయన త్యాగం, ఓర్పు వెలకట్టలేనివి. రుణం తీర్చలేనిది. అందుకే, మన ఎదుగుదలలో, మన జీవితంలో ఇంతటి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న తండ్రిని గౌరవించడం కోసం ఫాదర్స్? డేను జరుపుకుంటున్నాం. చిన్నప్పటి నుంచీ చేయి పట్టి నడిపించిన తండ్రి కృషి మరువకుండా, ఆయన చూపిన బాటలోనే ముందుకు సాగుతూ విజయాల్ని సొంతం చేసుకుంటున్నారు. నేడు తండ్రుల దినోత్సవం సందర్భంగా కథనం. విశాఖ కలెక్టర్ హరేంధిరప్రసాద్ వారి తండ్రి చూపిన బాటలో నడుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇందుకు సంబంధించి మరిన్ని విషయాలు ఆయన తెలియజేశారు. 'మాది తమిళనాడులోని సేలం సమీప నమక్కల్ జిల్లా గురుస్వామిపాళ్యం గ్రామం. నాన్న నాగమాణిక్యం, అమ్మ అలమేలు. వారు ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. నా ప్రాథమిక విద్యాభ్యాసం తల్లిదండ్రుల వద్దే సాగింది. ఆ తర్వాత బీటెక్, ఎంబీఏ పూర్తి చేయడంతో ఐటీ జాబ్ వచ్చింది. 2013లో ఐటీ ఉద్యోగాన్ని వదిలేసి, సివిల్స్‌కు ప్రిపేరయ్యాను. మొదటి ప్రయత్నంలోనే సివిల్స్‌లో ఉత్తీర్ణత




సాధించి ఐఏఎస్‌కు ఎంపికయ్యాను.

### తల్లిదండ్రులతో కలెక్టర్ హరేంధిరప్రసాద్

నా చదువుతో పాటు, ఉద్యోగ సాధన, ఐఏఎస్ ప్రయత్నాలు అన్నింటా నాన్న మద్దతు మరువలేనిది. నన్ను, అక్కను చిన్నతనం నుంచి క్రమశిక్షణ, నిబద్ధతతో పెంచారు. ఆ అలవాట్లే నా కెరీర్ ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఉపకరించాయి. 2015లో ఐఏఎస్‌కు ఎంపికయ్యాను. ఆ సమయంలో నాన్న కళ్లలో చూసిన ఆనందం జీవితంలో మరిచిపోలేను. అక్క డాక్టర్‌గా స్థిరపడ్డారు' అని హరేంధిర ప్రసాద్ తెలిపారు. 2025 : కుమార్తె వినికిడి లోపంతో జన్మించింది. అయినా ఆ తల్లిదండ్రులు బాధపడలేదు. స్వయంగా తను క్రికెటర్ కావడంతో కుమార్తెను ఉత్తమ క్రీడాకారిణిగా తీర్చిదిద్దాలని భావించారు కర్నూలుకు చెందిన తండ్రి షేక్ జకీర్ అహ్మద్. లాన్ టెన్నిస్‌లో తన కుమార్తె జఫ్రిన్‌కు ప్రత్యేక ట్రైనింగ్ ఇప్పించారు. ఆటలో రాణిస్తున్న జఫ్రిన్ ఇప్పటి వరకు తొమ్మిది అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఎనిమిది గోల్డ్ మెడల్స్ సొంతం చేసుకుంది. కుమార్తె జఫ్రీన్?తో తండ్రి షేక్ జకీర్ అహ్మద్ ఆకుకూరలమ్మి అమ్మాయిని తీర్చిదిద్ది : కుమార్తె శివాని పోలియో బారిన పడి చేయి కోల్పోయింది. భార్య క్యాన్సర్‌తో కాలం చేసింది. అయినప్పటికీ ఆయన గుండె ధైర్యంతో ముందుకెళ్లారు. అమ్మాయిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని భావించారు. ఓ వైపు ఆకుకూరలు అమ్ముతూనే ఆమెను ఉత్తమ క్రీడాకారిణిగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలుస్తున్నారు మద్దికెరకు చెందిన వీరప్ప.

### కుమార్తె శివానితో తండ్రి వీరప్ప

2025 : పిఠాపురానికి చెందిన అప్పన రాజేష్ బధిరురాలైన తన కుమార్తె రాజరాజేశ్వరి తన్వికి తానే వీనులై ఆమె భవిష్యత్ లక్ష్యం ఏంటో విన్నారు. పట్టుదలతో అమ్మాయి సాధించిన విజయాన్ని ప్రపంచానికి చెప్పేందుకూ ఆయనే గొంతుకయ్యారు. తన్వి ఇటీవల విడుదలైన జేఈఈ(అడ్వాన్స్‌డ్) పరీక్ష ఫలితాల్లో దివ్యాంగుల కోటాలో రెండో ర్యాంకు సాధించింది. చిన్నప్పట్నుంచి తన్వికి అందరు తండ్రుల్లానే రాజేష్ అన్నీతానయ్యారు. తన్వి పరిస్థితి తెలిసి ఇంటర్ పూర్తయ్యాక మళ్లీమళ్లీ చూసుకుంటూ, అర్థం చేసుకుని సాధన చేసేలా జేఈఈకి ఆన్‌లైన్ తరగతుల ద్వారా ట్రైనింగ్ ఇప్పించారు. ఆమె సాధించగలదనే ఆత్మస్థైర్యాన్ని నింపారు. తండ్రి కల నెరవేర్చేలా కంప్యూటర్ ఇంజినీరింగ్ చదువుతానని, సివిల్స్ సాధిస్తానని తన్వి చెబుతోంది.

## విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు..

# ఎన్‌జీవోలతో సీఎం సమక్షంలో కీలక ఒప్పందాలు

మొదటి పేజి తరువాయి

### ఈడీకి టీజీ నాబ్ ఫిర్యాదు.. డ్రగ్స్ - హవాలా ముఠాల ఆర్థిక బంధంపై ఫోకస్..

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం ఆలోచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్ ఫారమ్‌తో 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5, వేలకి పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్? భాషలతో పాటు మ్యాథ్స్? బేసిక్స్?ను ఈ సంస్థ అందిస్తోంది.



### ఫామ్‌హౌస్‌లో వరుస ప్రమాదాలు.. గులాబీ బాస్ సంచలన నిర్ణయం!

ఫిజిక్స్ వాలా ఇంటర్? విద్యార్థులకు నీట్?, జేఈఈ, క్లాట్? పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తుంది. ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలో ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్? 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్ పై శిక్షణను అందిస్తుంది.

### రేపు ఏసీబీ విచారణకు కేటీఆర్.. ఏం జరుగుతుందోనని బీఆర్ఎస్‌లో తీవ్ర ఉత్కంఠ

ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు , బాలికల అక్షరాస్యత మరియు విద్యా అవకాశాలను మెరుగుపరుస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సమక్షంలో ప్రముఖ సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను అందించనున్నది

తెలంగాణ ప్రభుత్వం. ఇందుకు నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్? పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్?దార్? నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్? అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో ఈరోజు కుదుర్చుకుంది.ద ేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకుంది.

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్ర´మాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు వస్తున్నాయి వివిధ సంస్థలు. నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్ ఫారమ్‌తో 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5,000కి పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరిం చనుంది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలో ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్? 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది.


పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యా ర్థులకు కోడింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్ పై శిక్షణను అందిస్తుంది. ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు, బాలికల అక్షరాస్యత, విద్యా అవకాశాలను మెరుగుపరుస్తుంది.

## సంచారజాతులు, నిరాశ్రయులకు దుస్తులు పంపిణి




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** హైదరాబాద్ మహా నగరంలో రోడ్ల పక్కన ఫుట్పాత్లె జీవనాధారంగా జీవనం సాగిస్తున్న అనాథలు, అభాగ్యులు, నిరుపేదలకు దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేసాము. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవాసభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డులో మెర్సీకిల్లింగ్ చిత్రం



**సికింద్రాబాద్ (తెలంగాణ సేన) జూన్ 15 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గద్దర్ ఫిల్మ్ అవార్డులు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. సినీ రంగంలో ఉత్తమ నటనతో పాటు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన వారిని సన్మానించి అవార్డులను అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క విజేతలకు రూ. 5 లక్షల చెక్కులతో అవార్డులు అందజేశారు. దర్శక నిర్మాత సూరపల్లి వెంకట్ రమణ రూపొందించిన మెర్సీకిల్లింగ్ సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్గా నటించిన హారిక (హరి)కి ఉత్తమ బేబీనటిగా గద్దర్ ఫిల్మ్ అవార్డు లభించింది. ఈ అవార్డులను మెర్షికిల్లింగ్ మూవీ లో నటులు బెజడి కిరణ్, ప్రతిభ, బేబీ హరి,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు సత్యం రాంపల్లి, మున్నూరు చందు, దర్శకుడు సూరపల్లి వెంకట్ రమణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హుస్నాబాద్ పోచమ్మ ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 15:** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని 2వ వార్డు లోని శ్రీ పోచమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలో పౌరులందరూ సుఖశాంతులతో, సమృద్ధిగా ఉండాలని,రాష్ట్రవ్యాప్తంగా మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించాం,అని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా ప్రజల వరకు చేరాలని, రాష్ట్రం మరింత అభివృద్ధి మార్గంలో ముందుకెళ్లాలని కోరారు.అయనతో పాటు ఆలయ పూజారులు, స్థానిక నాయకులు, అనేక మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ కార్యాలయం ప్రారంభం



**బన్సీలాల్ పేట్, జూన్ 15 :** తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ నూతన రాష్ట్ర కార్యాలయాన్ని ఆదివారం కవాడిగూడ లోని అన్నం కాంప్లెక్స్ లో పార్టీ జాతీయ అధ్యక్షుడు కేంద్ర నైపుణ్యం అభివృద్ధి, విద్యాశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర) జయంత్ చౌదరి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్, జాతీయ మహిళా అధ్యక్షురాలు కే. ఇందిరా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012 నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధనలో జరిగిన ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ పోషించిన పాత్రను గుర్తు చేశారు. తాను కూడా ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొన్నానని ఆయన అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో అనేక సమస్యలు ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్నాయి అన్నారు. రైతులు, యువత, మహిళలు, విద్యార్థుల సమస్యల పైన తమ టి ఆర్ ఎల్ డి ప్రజలతో కలిసి న్యాయపోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గౌరవ అధ్యక్షులు కిన్నెర సిద్దార్థ్, నాయకులు గిరి కుండె, విశాల్ వంజరి, మల్లేష్ గౌడ్, రిషబ్ జైన్, ఓంకార్, ప్రసాద్, భాస్కర్, నరసింహారావు, సాయిరాం, బేగ్, బీరప్ప, జానీ, సుజాత పాల్గొన్నారు.

## లబ్దిదారులకు పట్టాలను అందచేసిన కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్

గ్రామాల్లో పండగలా ముగ్గు పోసే కార్యక్రమం..

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు పట్టాలను అందజేసి, శుభాకాంక్షలు తెలియచేసిన ప్రణవ్






**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 15:** గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసే కార్యక్రమానికి హాజరవుతుండడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండలం బేతిగల్, హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామాల్లో పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, వొడితల ప్రణవ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## దొడ్డ మోహన్ రావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట తెలంగాణ సేన :** దాత ,ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ దొడ్డమోహన్ రావు నిన్న రాత్రి మరణించగా హైదరాబాద్ లోని వారి స్వగృహం లో పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత & నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .

# తెలంగాణలో విద్య హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది

తెలంగాణ విద్యార్థులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ-తెలంగాణ స్టేట్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్,హేమ జుల్లోజి,- బుర్ర రాము గౌడ్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు. తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వ పరిపాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిన దుస్థితిని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. 2023 ఎన్నికల సందర్భంగా చేసిన గొప్ప హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించి, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయ నియామకాలు లేని పరిస్థితిలో లక్షలాది విద్యార్థుల భవిష్యత్తును నాశనము చేస్తున్నారు.

**కాంగ్రెస్ హామీలు- కేవలం కాగితపు హామీలే..**

2023లో కాంగ్రెస్ ఇచ్చిన ప్రధాన హామీలు: విద్యార్థులకు ?5 లక్షల విద్యా భరోసా కార్డ్ ఉన్నత విద్య చదువుతున్న బాలికలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ డిజిటల్ తరగతులు, బలమైన పాఠశాల మౌలిక సదుపాయాలు ఖాళీ ఉపాధ్యాయ స్థానాల భర్తీ కానీ 18 నెలలు గడుస్తున్నా వాటిలో చాలా అమలవ్వలేదు: పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందకపోవడం చాలా దురదృష్టకరం, ముఖ్యమంత్రి గారే విద్యా శాఖ మంత్రి అయినప్పటికీ పరిస్థితి ఇంత దయనీయంగా ఉండటం అత్యంత దిగజారుడు పరిపాలనకు నిదర్శనం.

**విద్యా బడ్జెట్- జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు మించిన వెనుకబాటు...**

ప్రామాణికంగా సూచించిన 15-20% ఖర్చుతో పోల్చితే తెలంగాణ గణనీయంగా వెనుకబడింది. ఇది ఉపాధ్యాయుల కొరత, విద్యా ఫలితాల పతనం, మౌలిక సదుపాయాల లోపాలకు ప్రధానమైన కారణం. కాంగ్రెస్ ప్రభుత్వం...

**ఆమ్ ఆద్మీ పార్టీ : తెలంగాణ విద్యా ఉద్యమ కార్యాచరణ**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యంగా ఉండటాన్ని వెలుగులోకి తెచ్చేందుకు, అమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ మూడు దశల విద్యా ఉద్యమాన్ని ప్రారంభిస్తోంది:

1).ప్లకార్డులతో నిరసన- సోమవారం, 16 జూన్ 2025, సాయంత్రం 4 గంటలకు, అంబేద్కర్ విగ్రహం, హైదరాబాద్ (కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేయడాన్ని నిరసిస్తూ.

2).విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి- గురువారం, 19 జూన్ 2025, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫీసు, హైదరాబాద్ (పుస్తకాలు, యూనిఫాంలు, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులపై తక్షణ చర్యకు డిమాండ్)

3. )రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల పరిశీలన అన్ని జిల్లాల్లో

విద్యా ఎసీఓలు, తల్లిదండ్రుల సంఘాలతో కలిసి పాఠశాలల స్థితిగతులపై నివేదిక.

ఆమ్ ఆద్మీ పార్టీ: తెలంగాణ డిమాండ్లు అన్ని పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంలను తక్షణం పంపిణీ చేయాలి.విద్యా భరోసా కార్డును అన్ని విద్యార్థులకు అందించాలి. ఉచిత స్కూటర్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి. ఉపాధ్యాయ నియామకాలను తక్షణం పూర్తి చేయాలి. అన్ని పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంలను తక్షణం పంపిణీ చేయాలి. విద్యా భరోసా కార్డును అన్ని విద్యార్థులకు అందించాలి ఉపాద్యాయ నియామకాలను తక్షణం పూర్తి చేయాలి. ఉచిత స్కూటర్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి. విద్యా బడ్జెట్ను కనీసం మొత్తం బడ్జెట్లో 15% స్థాయికి పెంచాలి. ప్రజలకు పారదర్శకంగా విద్యా ఖర్చులపై డాస్బోర్డు విడుదల చేయాలి. ఆర్టిఈ చట్టం ప్రకారం 25% ప్రవేశాలను ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేయాలి ప్రైవేట్ పాఠశాలల ఫీజు నియంత్రణపై చర్యలు తీసుకోవాలి.ఇంకొక అంశంగా, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపుపై నియంత్రణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి. ఢిల్లీ మరియు పంజాబ్లలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాలు విజయవంతంగా ఫీజు నియంత్రణ విధానాన్ని అమలు చేసి ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వాస్తవ మౌలిక సదుపాయాలకు అనుగుణంగా మాత్రమే ఫీజు పెంపును అనుమతించాలి. ఏ పాఠశాల అయినా 10% కంటే అధికంగా ఫీజు



పెంచితే అది చట్టవిరుద్ధమని ప్రకటించాలి. ఇది తల్లిదండ్రుల ఆర్థిక భారం తగ్గించడంలో కీలకం.తెలంగాణ విద్యార్థులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఖండిస్తుంది.. విద్య అనేది బిక్ష కాదు ు అది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21-A ప్రకారం హక్కు, ముఖ్యమంత్రి విద్యాశాఖను అధిష్ఠించగా కూడా పిల్లలకు పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదు -అది విద్యార్థులపై చేసిన అన్యాయం...తెలంగాణ రాష్ట్రంలో విద్యా న్యాయానికి పోరాడే ప్రతి తల్లిదండ్రి, విద్యార్థి, ఉపాధ్యాయులతో ఆమ్ ఆద్మీ పార్టీ నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ హేమజుల్లోజి),బుర్ర రాము గౌడ్ - ఎక్స్ కన్వీనర్. (AAP TS) పి, హనుమంతు రావు సీనియర్ లీడర్ (AAP,TS) రెహమాన్ షరీఫ్ సీనియర్ లీడర్ (AAP,TS) పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన గౌరవ ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట తెలంగాణ సేన :** నల్లబెల్లి మండలంలో నారక్కపేట, రాంపూర్,మేడపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లబ్ధిదారులు ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. దాత,

## మాణికేశ్వరి నగర్ లో ఉచిత వైద్య శిబిరం



**తార్నాక, జూన్ 15 , తెలంగాణ సేన:** బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సిఐ ఎం.అప్పల నాయుడు అన్నారు. స్వాంతన చారిటబుల్ ట్రస్ట్, గద్దె రామోజీ ఫౌండేషన్, కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మాణికేశ్వరీ నగర్ కమ్యూనిటీ హాలులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి వచ్చిన జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ డాక్టర్ లు 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. ఈ శిబిరంలో ఎస్ఐ శ్రీహరి, టీడీపీ తార్నాక డివిజన్ అధ్యక్షుడు గండికోట విజయకుమార్, స్వాంతన చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి వీ.కే.శబరి, బి. నర్సింగ్ రావు, శిరీష, లావణ్య, ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్, కిమ్స్ ఫౌండేషన్ క్యాంపు కో ఆర్డినేటర్ జే. విక్రమ్ పాల్గొన్నారు.

## ప్రముఖ పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావు మృతికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పట్టణ పార్టీ శ్రేణులు...



**నర్సంపేట తెలంగాణ సేన :** దాత ,ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ దొడ్డమోహన్ రావు నిన్న రాత్రి మరణించ గా హైదరాబాద్ లోని వారి స్వగృహం లో పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . వారి ఆదేశాల మేరకు ఈరోజు నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం నందు కీర్తిశేషులు దొడ్డ మోహన్ రావు చిత్రపటానికి నివాళు లర్పించినా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధికి వారూ చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది , నియోజకవర్గ ప్రజలకు నిరుపేదలకు ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాల మరియు జిల్లా హాస్పిటల్ నిర్మాణానికి కావాల్సిన 20 ఎకరాల భూమిని దాతగా అందివ్వడం జరిగింది. మాదన్నపేట కట్టపైన పురాతన శివాలయాన్ని పునర్నిర్మించి పట్టణ ప్రజల ఆధ్యాత్మిక సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. కరోనా కష్టకాలంలో మృతి చెందిన కుటుంబ సభ్యుల పిల్లలకు ఆర్థిక సహాయం చేశారు, కెసిఆర్ గారి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమంలో మొదటి దాతగా ఉండి చెరువులను ఆధునికరించారు, వారు జన్మించిన సొంత గ్రామంలో ఆలయాన్ని నిర్మించి గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు పార్టీ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి మాజీ కౌన్సిలర్స్ బండి రమేష్, మండల శ్రీనివాస్, ఎండి పాషా, పెండెం వెంకటేశ్వర్లు, గందె చంద్రమౌళి, పుల్లూరు స్వామి గౌడ్, పెండ్యాల యాదగిరి, మంద ప్రసాద్, అప్పల సుదర్శన్, చుక్క అనిల్, బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య, ఐలోని శ్రీను, గిరగాని సాంబయ్య గౌడ్, మునిగాల కళాధర్ రావు, బగ్గి రాజు, తాబేటి శంకర్ గౌడ్, నల్ల రవీందర్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

### యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్



**శాలిగౌరారం మండలం తెలంగాణ సేన 15:** కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ ఆదివారం తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. శాలిగౌరారం మండల వ్యాప్తంగా సుమారు 6506 మంది రైతులకు 54 కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.రైతు భరోసా, అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ వరకు ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్,ఇందిరమ్మ ఇండ్లు, అసిఫ్ నగర్ కాల్వ,మాధారం నుంచి ఇటుకులపాడు వల్లాల నుంచి జాలంవారి గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు,గ్రామాలలోని సిసి రోడ్ల నిర్మాణం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గతంలో లేనంతగా అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో పేదలకు జరుగుతుందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే మందుల సామేలపై కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. గతంలో ఏ సంక్షేమ పథకమైన బిఆర్ఎస్ వాళ్లకి వచ్చేదని నేడు పార్టీలకతీతంగా రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం



**సికింద్రాబాద్, జూన్ 15, తెలంగాణసేన :** కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా జాముస్మానియాలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమాన్ని బౌద్ధనగర్ డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకల హర్ష కిరణ్, హనుమంతు ముదిరాజ్, సత్యనారాయణ, రాజ్‌కుమార్ నేత, నాగరాణి, వనమాల శీను, రాజు సాగర్, యాదమ్మ, మమత, జోష్న, శ్యామ్ ముదిరాజ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. వృద్ధుల పట్ల మానవీయతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం సంతృప్తిని కలిగించింది అని అన్నారు.

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కును కలిసిన కొమరవెల్లి సుధాకర్



**తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కును ఆదివారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తో కలిసి మర్యాద పూర్వకంగా కలిసిన గజ్వేల్ ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు కొమరవెల్లి సుధాకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక,ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని,నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై, రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతూ మంచి పేరు తెచ్చుకున్న మల్లు బట్టి విక్రమార్క భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకోవడం జరిగింది అన్నారు.

# డీసీసీబీ డైరెక్టర్ హరీష్ కుమార్ కిడ్నాప్ కలకలం



### తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద చాకచక్యంగా తప్పించుకున్నారు

**మామడ /నిర్మల్ /జూన్ 15/ తెలంగాణ సేన న్యూస్ :** ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) డైరెక్టర్, టీఆర్ఎస్ నాయకుడు చిక్యాల హరీష్ కుమార్ కిడ్నాప్ ఆదివారంనాడు తెల్లవారుజామున కలకలం రేపింది. మామడ మండలంలోని పోన్కల్ గ్రామానికి చెందిన హరీష్ కుమార్ ను శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత, ఆదివారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆయన నివాసం నుంచి కిడ్నాప్ చేశారు. దుండగులు హరీష్ కుమార్ ను నిద్రలేపి వాహనంలో ఎక్కించుకొని తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మూడు కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగంతకులు కారులో హైదరాబాద్ వైపు తరలించారు. ఈ క్రమంలో హరీష్ కుమార్ తన సన్నిహితులకు ఫోన్ చేసి కొంత నగదు కావాలని కోరినట్లు కూడా సమాచారం. కిడ్నాప్ లో భాగంగా హైదరాబాద్ వైపు వెళుతున్న కారు తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద ఆగిన సమయంలో హరీష్ కుమార్ చాకచక్యంగా కిడ్నాపర్ల చెర నుంచి తప్పించుకున్నారు. అక్కడినుండి నేరుగా తూప్రాన్ పోలీస్ స్టేషన్ ను వెళ్లి జరిగిన సంఘటన గురించిన పోలీసులకు వివరించారు. తూప్రాన్ పోలీసులు మామడ పోలీసులకు సమాచారం అందించారు. ఈ కిడ్నాప్ వెనుక హరీష్ కుమార్ కు తెలిసిన వ్యక్తులే ఉన్నారనే ప్రచారం జిల్లాలో జరుగుతోంది. ప్రస్తుతం హరీష్ కుమార్ సురక్షితంగా ఉన్నారని మామడ ఎస్సై అశోక్ తెలిపారు. తమకు సమాచారం ఉందని, విచారణ జరుపుతున్నామని, వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు అజార్ జన్మదిన వేడుకలు



**తెలంగాణ సేన :** యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు అజార్ జన్మదినం సందర్భంగా ఆదివారం గజ్వేల్ నియోజకవర్గం లో అజార్ అభిమానుల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో అజార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ఆధ్వర్యంలో అజార్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ అజార్ రాజకీయ వ్యాపార రంగంలో రాణిస్తూ సేవా కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న అజార్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కూరాకుల సాయి, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, కొమురవెల్లి ప్రవీణ్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 11 సంవత్సరాల బిజెపి పాలనపై రచ్చబండ కార్యక్రమం



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి గ్రామంలో ఆదివారం బీజేపీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 11 సంవత్సరాల నరేంద్ర మోదీ పరిపాలన గురించి ప్రజలకు వివరించే కార్యక్రమం ములుగు మండల బిజెపి అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చ గీతా సెల్ రాష్ట్ర కో కన్వీనర్, సిద్దిపేట జిల్లా ఓబీసీ ఇంచార్జ్ రాగుల కిరణ్ కుమార్ గౌడ్,సిద్దిపేట జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి గజ్వేల్లి కృష్ణమూర్తి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ద్వారానే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమని భారత దేశ బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచ దేశాల సరసన నిలిచే విధంగా కృషి చేస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం బిజెపి శ్రేణులు కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో దిశ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కట్ట భాగ్యలక్ష్మి,ములుగు మండల బిజెపి మాజీ అధ్యక్షుడు రమేష్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు దుర్గం మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నక్క హరికృష్ణ, అరవింద్ , ప్రవీణ్ గౌడ్,సత్యనారాయణ, కిట్టు మహేష్,సాయి,జగన్,, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్. అనిల్ కుమార్ జాదవ్ కు సుమన్ టీవీ అవార్డు







**ముధోల్/జూన్ 15/తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ బెస్ట్ డాక్టర్ అవార్డుకు ఎన్నికయ్యారు. వైద్యరంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు సుమన్ టీవీ వారు ఈ అవార్డుకు డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ ను ఎన్నిక చేసినట్లు తెలిపారు. హైదరాబాదులో ఆదివారం జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ కు ఘనంగా సన్మానించి, ఎమ్మెల్సీ అద్దంకి శ్రీనివాసరావు చేతులమీదుగా అవార్డును అందించారు. డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ ను ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరియు జి డి ఆర్ మెమోరియల్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బైంసా వైద్యులు డాక్టర్ ఏ దామోదర్ రెడ్డి, డాక్టర్ దీప జాదవ్, డాక్టర్ సుమల రెడ్డి, డాక్టర్ ప్రీతం ,డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ సూర్యకాంత్ రెడ్డి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ రచన మరియు సిబ్బంది, బైంసా ఆరె మరాఠా సంఘం గౌరవ అధ్యక్షులు, జాధవ్ పుండలిక్ రావు పాటిల్, అధ్యక్షులు రఘువీర్ పాటిల్, సభ్యులు అభినందించారు.

## గుమ్మడి గింజలు ఎక్కువగా తింటున్నారా..? ఇలాంటి సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు మరీ..!




గుమ్మడి గింజలతో అలెర్జీ ఉన్నవారిలో అతిగా తినటం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి. గుమ్మడి గింజలు తరచుగా తినడం వల్ల కొంతమందిలో బీపీ తగ్గుతుంది. ఇప్పటికే లో బీపీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు వీటిని తినకపోవటమే ఉత్తమం అంటున్నారు. అలాగే, చిన్న పిల్లలకు గుమ్మడి గింజలు ఇవ్వకూడదు. అవి గొంతులో ఇరుక్కుపోవచ్చు. పెద్దలు కూడా వాటిని బాగా నమిలి తినాలి. గుమ్మడి గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటాయి. అందుకే వీటిని రెగ్యులర్‌గా మనం డైట్‌లో యాడ్ చేయడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల్లో విటమిన్ ఇ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి 2, ఫోలేట్, బీటా కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ కూడా మన ఆరోగ్యానికి, శరీరానికి అనేక రకాలుగా ఉపయోగపడతాయి. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం చాలా మంచిది. అయితే, ఏదైనా సరే అతిగా తినటం వల్ల అనర్థాలకు దారితీస్తుందని మనందరికీ తెలిసిందే.. గుమ్మడి గింజల విషయంలో కూడా అంతే. గుమ్మడి గింజల్ని ఎక్కువగా తినటం వల్ల తీవ్ర సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. గుమ్మడి గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఎక్కువగా తినటం వల్ల తీవ్రమైన కడుపు నొప్పి, విరేచనాలు కలిగించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుమ్మడి గింజలు కొంతమందిలో బరువు పెరగడానికి కారణం అవుతాయి. మరికొంత మందిలో ఇవి అలెర్జీలను కూడా కలిగిస్తాయని చెబుతున్నారు. గుమ్మడి గింజలతో అలెర్జీ ఉన్నవారిలో అతిగా తినటం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి. గుమ్మడి గింజలు తరచుగా తినడం వల్ల కొంతమందిలో బీపీ తగ్గుతుంది. ఇప్పటికే లో బీపీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు వీటిని తినకపోవటమే ఉత్తమం అంటున్నారు. అలాగే, చిన్న పిల్లలకు గుమ్మడి గింజలు ఇవ్వకూడదు. అవి గొంతులో ఇరుక్కుపోవచ్చు. పెద్దలు కూడా వాటిని బాగా నమిలి తినాలి.

ఊడిపోయిన జుట్టుని తిరిగి మొలిపించే మ్యాజిక్ సీడ్స్.. ఇలా వాడితే
తల్లి ప్రేమకు నిలువెత్తు నిదర్శనం.. కుమార్తెకు కిడ్నీ దానం చేసిన
రోజుకి రెండు ఖర్జూరాలు తింటే ఇన్ని లాభాలా..? ఇది తెలిస్తే వెంటనే
ఒక్క గ్లాసు మీ జీవితాన్ని మార్చగలదు.. ఒంట్లో వ్యాధులన్నీ పరార్..!

అయితే, వీటిని సరైన పద్ధతిలో తిన్నప్పుడు మాత్రమే వాటి పూర్తి ప్రయోజనాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజలను సలాడ్, గ్రానోలా బార్‌లు, స్మూతీలు వంటి వంటకాలలో చేర్చుకుని తీసుకొచ్చు. లేదంటే దొరగా వేయించుకుని కూడా తీసుకొవచ్చు అంటున్నారు.

## తరచుగా విద్యుత్ కోతలు జరుగుతుంటే ఫ్రిడ్జ్ లో ఈ వస్తువులు పొరపాటున కూడా పెట్టవద్దు.. ఎందుకంటే



వేసవి వచ్చిదంటే చాలు చాలా ప్రాంతాల్లో తరచుగా విద్యుత్ కోతలు జరుగుతూ ఉంటాయి. ఇలా విద్యుత్ కోత ఉండే ప్రదేశంలో ఎవరైనా నివసిస్తుంటే.. ఆహార పదార్థాలను రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి. తరచుగా విద్యుత్ కోతల కారణంగా, రిఫ్రిజిరేటర్ ఉష్ణోగ్రత మారుతూ ఉంటుంది. అందువలన ఫ్రిడ్జ్ లో పెట్టిన కొన్ని రకాల వస్తువులు చెడిపోతాయి. కనుక తరచుగా కరెంటు పోయినప్పుడు రిఫ్రిజిరేటర్‌లో ఏ వస్తువులను నిల్వ చేయకూడదో ఈ రోజు తెలుసుకుందాం? మన ఇళ్లలో మనం రోజువారీ అవసరాలకు పూర్తిగా ఆధారపడే వాటిలో రిఫ్రిజిరేటర్ ఒకటి. అది మిగిలిపోయిన ఆహారం కావచ్చు, పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులు కావచ్చు లేదా కూరగాయలు, పండ్లు కావచ్చు. మనం రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయడం ద్వారా ప్రతిదీ చాలా కాలం పాటు సురక్షితంగా ఉంచడానికి ప్రయత్నిస్తాము. అయితే ఎవరైనా తరచుగా విద్యుత్తు సరఫరా నిలిచిపోయే ప్రాంతంలో నివసిస్తుంటే.. కొంచెం జాగ్రత్తగా ఉండాలి. తరచుగా విద్యుత్ కోతల కారణంగా.. రిఫ్రిజిరేటర్ ఉష్ణోగ్రత స్థిరంగా ఉండదు. దీని కారణంగా రిఫ్రిజిరేటర్ లోపల ఉంచిన వస్తువులు త్వరగా చెడిపోతాయి. కరెంటు వస్తూ పోతూ ఉంటే.. రిఫ్రిజిరేటర్ పదే పదే చల్లగా, వేడిగా మారుతుంది. దీని కారణంగా కొన్ని ఆహార పదార్థాలు త్వరగా కుళ్ళిపోవడం ప్రారంభమవుతాయి. వాటిలో హానికరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది. అపుడు ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. ఒకొక్కసారి ఇతర తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది. కనుక పదే పదే కరెంటు పోతుంటే.. మీరు ఏ వస్తువులను ఫ్రిజ్‌లో ఉంచకూడదో తెలుసుకుందాం. పాలు, పాల ఉత్పత్తులు పాలు, పెరుగు, జున్ను , పాల క్రీమ్ వంటి పాల ఉత్పత్తులు చాలా త్వరగా చెడిపోతాయి. రిఫ్రిజిరేటర్ తగినంత చల్లగా లేనప్పుడు.. ఈ వస్తువులలో బ్యాక్టీరియా చాలా త్వరగా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వీటిని తినడం వలన కడుపు నొప్పి, వాంతులు-విరేచనాలు లేదా ఫుడ్ పాయిజనింగ్ సంభవించవచ్చు.

# నిర్మల్ కాంగ్రెస్ లో తారాస్థాయికి వర్గ విభేదాలు

**ఇన్చార్జ్ మంత్రి మార్పు, సామాజిక సమీకరణాలతో మరింత రాజుకుంటున్న రాజకీయ వేడి - పార్టీ భవిష్యత్తుపై ఆందోళన**

**వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**





**నిర్మల్/జూన్ 25/తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వర్గ విభేదాలు ప్రమాదకర స్థాయిలో తారాస్థాయికి చేరాయి. జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు మూడు ప్రధాన వర్గాలుగా చీలిపోయి, స్థానిక నాయకత్వం మధ్య తీవ్ర ఉద్రిక్తత, అపనమ్మకానికి దారితీస్తున్నాయి. పార్టీ అధిష్టానం ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఈ విభేదాలు అదుపులోకి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా సీతక్కను మార్చి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు బాధ్యతలు అప్పగించడం ఈ రాజకీయ వేడిని మరింత పెంచిందా?. కొత్త సమీకరణాలు, సామాజిక వర్గాల ప్రభావం జిల్లా రాజకీయాలపై ఎలా ఉంటుందనేది ఇప్పుడు జిల్లా కాంగ్రెస్ వర్గాల్లో, రాజకీయ పరిశీలకుల్లో సర్వత్రా ఆసక్తి రేపుతోంది. ఒక వర్గానికి చెందిన ఒకే ఇంట్లో రెండు నామినేటెడ్ పదవులు ఇవ్వడం పట్ల కొంత విభేదాలు కాంగ్రెస్లో కొనసాగుతున్నాయి. నిర్మల్ నియోజవర్గంలో దిలావర్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజీనామా చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికి మాత్రం బహిరంగంగా ప్రకటించకపోవడంతో భుజగిస్తున్నట్టు తెలుస్తుంది. ఇతర రాజకీయ పార్టీల వైపు వెళ్లే ఆలోచనతోనే రాజీనామా చేసినట్లు ప్రచారం లేక పోలేదు.

**మూడు వర్గాలుగా చీలిపోయిన కాంగ్రెస్: ఎవరు ఎవరితో?**

నిర్మల్ జిల్లా కాంగ్రెస్ లో ప్రస్తుతం మూడు ప్రధాన వర్గాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక వర్గానికి మాజీ మంత్రి, సీనియర్ నాయకులు ఎ. ఇంద్రకరణ్ రెడ్డి నాయకత్వం వహిస్తుండగా, రెండో వర్గానికి డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు నేతృత్వం వహిస్తున్నారనే కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు. టిఆర్ఎస్ పార్టీ నుండే ఈ రెండు వర్గాల మధ్య దీర్ఘకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఇప్పుడు ఒకే పార్టీ లో మేడంతో వీరిద్దరూ తమ తమ వర్గాలను బలోపేతం చేసుకోవడంలో నిమగ్నమై ఉన్నారు. మూడో వర్గం స్థానిక నాయకులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన కార్యకర్తలతో ఏర్పడి, ఈ రెండు వర్గాలకు సమాంతరంగా తమ ప్రభావాన్ని చూపడానికి ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా కీలక సమయాల్లో ఈ మూడో వర్గం ఎటువైపు మొగ్గు చూపుతుందనేది జిల్లా రాజకీయాల్లో కీలకంగా మారింది.

**ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీహరి రావు మధ్య ఆధిపత్య పోరు: తెరవెనుక కుమ్ములాటలు**

మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావుల మధ్య చాలా కాలంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది. జిల్లా పార్టీలో తమ పట్టు నిలుపుకోవడం కోసం గుట్టు చప్పుడు కాకుండా ఎవరికి వారే యమునా తీరు అన్నట్లు . ఈ విభేదాలు పార్టీ బలోపేతానికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయన్న అభిప్రాయం పార్టీ శ్రేణులలో బలంగా వ్యక్తమవుతోంది. సీనియర్ కాంగ్రెస్ నాయకులను డీసీసీ సరిగా పట్టించుకోవడం లేదని వస్తున్న విమర్శలు ఈ వర్గ విభేదాలకు మరింత ఆజ్యం పోస్తున్నాయి. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన సీనియర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల వారు పార్టీ కార్యక్రమాలకు దూరమవుతున్నారని, ఇది పార్టీకి నష్టం కలిగిస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అసంతృప్తి కూడా వర్గ విభేదాలను తీవ్రతరం చేస్తోంది.

**ఎంపీ ఎన్నికల నుండి సీతక్క-శ్రీహరి రావు మధ్య దూరం: సమన్వయం లోపం**

నిర్మల్ జిల్లాలో జరిగిన గత లోక్ సభ ఎన్నికల నుండే నాటి ఇన్చార్జ్ మంత్రి సీతక్క, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావుల మధ్య దూరం పెరిగినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఎంపీ ఎన్నికల సమయంలో ప్రచారంలో సమన్వయం లోపించిందని, ఇరు వర్గాల మధ్య సఖ్యత లేకపోవడం వల్ల పార్టీ అభ్యర్థికి నష్టం జరిగిందని అనేకమంది కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ దూరం ఇప్పటికీ కొనసాగుతుండటం, తాజా ఇన్చార్జ్ మంత్రి మార్పుతో మరింత స్పష్టమైంది. ఈ విభేదాల కారణంగా క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకలాపాలు మందగించాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

**సీతక్క స్థానంలో జూపల్లి: సామాజిక సమీకరణాలపై ప్రభావం**

నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా సీతక్కను మార్చి, మంత్రి జూపల్లి కృష్ణారావుకు బాధ్యతలు అప్పగించడం వెనుక అనేక రాజకీయ కారణాలు ఉన్నాయన్న చర్చ జిల్లా వ్యాప్తంగా జరుగుతోంది. సీతక్క ఈ మార్పు నిర్మల్ జిల్లాలోని సామాజిక సమీకరణాలపై మరింత ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది ఒక వర్గానికి అనుకూలంగా మారితే, ఇతర సామాజిక వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలలో అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉంది. ఈ పరిణామం ఇప్పటికే ఉన్న వర్గ విభేదాలను మరింత పెంచి, కొత్త వర్గాలు ఏర్పడటానికి దారితీయవచ్చని తెలుస్తోంది. జూపల్లి రాకతో పార్టీలోని వర్గాలను ఏ విధంగా కలుపుకుపోతారనేది కీలకం.

**పార్టీ అధిష్టానానికి సవాలు: ..: భవిష్యత్ కార్యాచరణపై ఒత్తిడి**

నిర్మల్ జిల్లా కాంగ్రెస్ లో నెలకొన్న ఈ అంతర్గత కలహాలు పార్టీ అధిష్టానానికి పెద్ద సవాలుగా మారాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ, జిల్లా స్థాయిలో పార్టీ పరిస్థితి అధ్వాన్నంగా ఉండటం అధిష్టానాన్ని కలవరపెడుతోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, త్వరలో జరిగే అసెంబ్లీ ఉపఎన్నికలు లేదా సాధారణ ఎన్నికలకు ముందు ఈ వర్గ విభేదాలను పరిష్కరించకపోతే పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కొత్త ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ వర్గాలను ఏ విధంగా సమన్వయం చేస్తారు, జిల్లా నాయకత్వం మధ్య సయోధ్య కుదిర్చి, పార్టీని ఏకతాటిపైకి తీసుకురావడంలో ఎంతవరకు విజయం సాధిస్తారనేది వేచి చూడాలి. అధిష్టానం ఈ సమస్యపై తక్షణమే దృష్టి సారించి, సమర్థవంతమైన కార్యాచరణను రూపొందించకపోతే నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలహీనపడే అవకాశం ఉంది. నిర్మల్ కాంగ్రెస్ లో నెలకొన్న ఈ రాజకీయ పరిణామాలు రానున్న రోజుల్లో మరింత ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని పార్టీ అధిష్టానం ఎలా పరిష్కరిస్తుంది? కొత్త ఇన్చార్జ్ మంత్రి పాత్ర ఎంతవరకు ప్రభావం చూపుతుందో ..? వేచి చూడాల్సిందే.

# బాసర గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ఐదుగురు మృతి


**ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు**

**మృతులంతా హైదరాబాద్ దిల్సుక్ నగర్ ప్రాంతానికి చెందిన వారు**

**పుణ్యస్నానాలు చేసేందుకు వెళ్లి నీట మునిగి మృతి**

**మృతులంతా 25 ఏళ్ల లోపు**





**బాసర:జూన్ 15/తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా:- బాసర పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారు దర్శనానికి వచ్చిన భక్తులు గోదావరి నదిలో విషాదం చోటు చేసుకుంది.. ఇక్కడ గోదావరిలో స్నానానికి దిగిన అయిదుగురు గల్లంతయ్యారు.. వారిలో ఐదుగురు మృతదేహాలను వెలికి తీశారు. గోదావరి నదిలో ఈతగాళ్లుతో మృతులంతా హైదరాబాద్ వాసులుగా గుర్తించారు.. గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ఐదుగురు మరణించారు. ఐదుగురు కూడా ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తించారు. వీరంతా హైదరాబాద్‌లోని దిల్సుక్ నగర్ చెందిన వారని అధికారులు తెలిపారు. గోదావరిలో ఆదివారం ప్రమాదవశాత్తు మునిగి చనిపోయారని తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన మూడు కుటుంబాలు హైదరాబాద్ లో చింతల్ కు నివాసముంటున్నాయి.. దాదాపు 18 మంది బాసరలోని అమ్మవారి దర్శనానికి వచ్చారు.. ఈ సందర్భంగా గోదావరిలో పుణ్య స్నానాలు చేస్తుండగా ఐదుగురు గల్లంతయ్యారు.

**గోదావరిలో మునిగి అయిదుగురు దుర్మరణం**

గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ఐదుగురు మరణించారు. ఐదుగురు కూడా ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తించారు. వీరంతా హైదరాబాద్‌లోని దిల్సుక్ నగర్ కు చెందిన వారని అధికారులు తెలిపారు. గోదావరిలో ఆదివారం ప్రమాదవశాత్తు మునిగి చనిపోయారని తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన మూడు కుటుంబాలు హైదరాబాద్ లో చింతల్ నివాసముంటున్నాయి.. దాదాపు 18 మంది బాసరలోని అమ్మవారి దర్శనానికి వచ్చారు.. ఈ సందర్భంగా గోదావరిలో పుణ్య స్నానాలు చేస్తుండగా ఐదుగురు గల్లంతయ్యారు. మృతులు రాకేష్ (17), వినోద్ (18), రుతిక్ ( 22), మదన్ (18) భరత్ (23) గుర్తించారు. తేలిన ఇసుక మెటల వద్దకు చేరుకుని స్నానాలు చేస్తుండగా.. లోతైన ప్రాంతంలో మునిగి చనిపోయారని పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకొని బాసర ఎస్సై బి శ్రీనివాస్. సిబ్బందితో వెళ్లి ఐదుగురు మృతదేహాలను వెలికితీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు. గజ ఈతగాళ్ల సాయంతో మృతులను బయటకు వెలికి తీశారు. గోదావరి మొదటి ఘాట్ నుంచి అంబులెన్స్‌లో మృతదేహాలను భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఐదుగురు మృతదేహాలను వెలికితీశారని. కుటుంబ సభ్యులు చెబుతున్నారు. మొత్తం 18 మంది విహార యాత్రగా అమ్మవారి దర్శనం కోసం బాసరకు వచ్చారని.. ఇంతలోనే ఈ ఘోరం జరిగిందని పేర్కొంటున్నారు. డెడ్ బాడీలను భైంసా ఏరియా హాస్పిటల్ పోస్టుమార్టం కోసం తీసుకెళ్లారు . ఏరియా హాస్పిటల్ చేరుకున్న ఏఎస్పీ అవినీష్ కుమార్. ముధోల్ సిఐ మల్లేష్ . పోలీస్ సిబ్బంది చేరుకున్నారు

# జూన్ 17 మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి..**

**శాంతి చర్చలు ప్రారంభించాలని డిమాండ్**

**ప్రజా సంఘాల నేతలు**




**నల్గొండ జిల్లా,తెలంగాణ సేన: :** ఆపరేషన్ కగార్ పేరుతో మోడీ ప్రభుత్వం గత 17 నెలల కాలం నుండి అత్యంత దుర్మార్గంగా మావోయిస్టుల,ఆదివాసీలపై యుద్ధం చేస్తూ బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో 541 మందికి పైగా హత్య చేసిందని తక్షణమే శాంతి చర్చలు జరపాలని,యుద్ధ ప్రక్రియను నిలిపివేయాలని పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 17న హైదరాబాదులో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ను నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ, మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఇందూరి సాగర్,పందుల సైదులు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్నికి, చట్టాలకు తిలోదకాలిస్తూ ఆదివాసులు, మావోయిస్టులపై హత్యాకాండను కొనసాగిస్తూ నరమేధాన్ని సృష్టిస్తుందని అన్నారు.విదేశీ, బహుళ జాతి, కార్పోరేట్ సంస్థలకు అటవీ సంపదను అప్ప చెప్పుటకు కుట్ర పన్నుతూ ఆదివాసీలపై, మావోయిస్టులపై హింసకు పాల్పడుతుందని అన్నారు.మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు గారిని చంపిన మరసటి రోజున రెండున్నర వేల ఎకరాల భూములను, చెట్లను ఆదానికి అప్పజెప్పడంతోనే బిజెపి ప్రభుత్వం ఎవరి కోసం ఈ మారణకాండ కొనసాగిస్తుందో ఈ దేశ ప్రజలకు అర్థమైందన్నారు.ఆదివాసీలకు గిరిజనులకు ఉన్నటువంటి చట్టబద్ధహక్కులైన 1/70, పిసా చట్టం,అటవీ సంరక్షణ చట్టాలను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని, ఈ దేశ ప్రజలను సంపుక తింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.శత్రు దేశంతో చర్చలు జరుపుతున్నప్పుడు స్వదేశీ పౌరులతో చర్చలు జరపడానికి అభ్యంతరం ఏమిటన్నారు.కేంద్రం తక్షణమే యుద్ధాన్ని నిలిపివేసి, ఆదివాసీలు, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు., రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన నిబంధనలు మోడీ ప్రభుత్వం అనుసరించేటట్లుగా ఒత్తిడి తీసుకురావడానికి మావోయిస్టులతో శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగి రావాలని,ఈ దేశ సంపదను,ఆదివాసీల ను కాపాడుకునే దిశగా ఈనెల 17 న హైదరాబాదులో జరిగే మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యావంతులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కె.పర్వతాలు తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రజాపంట్ జిల్లా కన్వీనర్ సిహెచ్ సుధాకర్ రెడ్డి,టీజేఏసీ జిల్లా నాయకులు తోట నరసింహ చారి,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి భిక్షం,రైతాంగ ప్రతిఘటన వేదిక కన్వీనర్ గూడూరు జానకిరామ్ రెడ్డి,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్ గౌడ్ బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి,చింతల విజయ్ కుమార్ గౌడ్,కొంపెల్లి రామన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఊడిపోయిన జుట్టుని తిరిగి మొలిపించే మ్యాజిక్ సీడ్స్.. ఇలా వాడితే హెయిర్ కలర్ తో పనిలేదు..



నూనెను మీ జుట్టుకు క్రమం తప్పకుండా అప్లై చేయడం వల్ల మీ జుట్టు త్వరలోనే సహజంగా నల్లగా మారుతుంది. నల్ల జీలకర్ర నూనె మిశ్రమాన్ని మీ తలకు పట్టించి, ఒక రోజంతా అలాగే వదిలేయండి. మరుసటి రోజు ఉదయం శుభ్రమైన నీటితో మీ తలను బాగా కడగాలి. ఇది మీ జుట్టును నల్లగా చేయడమే కాకుండా, మందంగా, ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. ఇది మీ జుట్టు రాలకుండా కంట్రోల్ చేస్తుంది. నేటి ఆధునిక యుగంలో అభివృద్ధితో పాటు, అస్తవ్యస్థమైన జీవనశైలి ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతోంది. నేటి బిజీ జీవితం కారణంగా చిన్న వయసులోనే ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. జుట్టు రాలడం, బట్టతల, నెరిసిపోయిన జుట్టు వంటి సమస్యలు ఎక్కువ మందిని వేధిస్తున్నాయి. అయితే, జుట్టు పెరుగుదలకు మార్కెట్లో అనేక రకాల నూనెలు అందుబాటులో ఉన్నాయి. కానీ, అవన్నీ కెమికల్ ఆధారితమైనవి. దాంతో జుట్టు రాలడానికి కారణమవుతాయి, జుట్టు ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తాయి. దీనికి పరిష్కారంగా కొబ్బరి నూనె అద్భుతాలు చేస్తుంది. ముఖ్యంగా మీరు కొబ్బరి నూనెతో కొన్ని పదార్థాలను కలిపి రాసుకున్నప్పుడు, అది మీ జుట్టును వేర్ల నుండి నల్లగా మారుస్తుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం కొబ్బరి నూనె జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. కొబ్బరి నూనెలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి కొబ్బరి నూనె ఉత్తమ ఔషధమని నిపుణులు అంటున్నారు. ఇది చుండ్రుకు, తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి ఒక అద్భుత నివారణగా పనిచేస్తుంది. ముఖ్యంగా, నల్ల జీలకర్రను కొబ్బరి నూనెతో కలిపి రాయడం వల్ల జుట్టు మూలాల నుండి నల్లగా మారుతుంది. నల్ల జీలకర్రను తక్కువ మంట మీద వేయించి, ఒక కప్పు కొబ్బరి నూనె వేసి తక్కువ మంట మీద వేడి చేయాలి. ఈ నూనె బాగా మరిగించి చల్లార్చుకోవాలి. ఇలా తయారు చేసుకున్న కొబ్బరి నూనె రాత్రి పడుకునే ముందు జుట్టుకు రాసి మసాజ్ చేయండి. ఈ నూనెను మీ జుట్టుకు క్రమం తప్పకుండా అప్లై చేయడం వల్ల మీ జుట్టు త్వరలోనే సహజంగా నల్లగా మారుతుంది. నల్ల జీలకర్ర నూనె మిశ్రమాన్ని మీ తలకు పట్టించి, ఒక రోజంతా అలాగే వదిలేయండి. మరుసటి రోజు ఉదయం శుభ్రమైన నీటితో మీ తలను బాగా కడగాలి. ఇది మీ జుట్టును నల్లగా చేయడమే కాకుండా, మందంగా, ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. ఇది మీ జుట్టు రాలకుండా కంట్రోల్ చేస్తుంది.